# అశ్రుతర్పణం



శ్రీ సాయీ సేవా సమితి ట్రస్టు సభ్యులలో ఒకరైన శ్రీ బూర్లగడ్డ గోపీకృష్ణ తల్లిగారైన శ్రీమతి బూర్లగడ్డ సులోచన గారు (69 సంవత్సరాలు) పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ స్వామీ సత్య పదానంద ప్రభుజీ వారి శిష్యులు. తెనాలి వాస్తవ్యులు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ 13, శుక్రవారం, 2023వ తేదీన సాయిలో ఐక్యమైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సాయినాథుని ప్రార్థన చేస్తూ ....

- సాయిధామం సేవాశ్రమం







# సాయిభక్త దాసగణు

రచన : విజయ కిషోర్

(గత సంచిక తరువాయి)

కానీ, కఠోరమైన సత్యమేమిటంటే, ఆ ఇరుకైన దారిలో ఇక దేనికి చోటు లేదు. మతం, జాతి, ధర్మం, సాధన, అనుభవాలు వగైరా అన్నింటిని బయటే వదిలేసి ఒంటరిగా (హృదయం లోపలికి) ప్రయాణించాల్సి ఉంటుంది. సద్గురు స్మరణలో లీనమై అహం విస్మరణలో పడినప్పుడు మాత్రమే ఆ దారిలో ప్రయాణించడం సాధ్యమవుతుంది. కారణం, జాతి, మత, ధర్మాలకు అతీతుడై సర్వ జీవ హృదయాలలో, సకల చరాచరాలలో వసించే ఆ భగవంతుని గుమ్మం ముందు నిలబడి - ఆ భగవంతుని నుండే ఉద్భవించిన జీవుడు - నేను ఫలానా మతం నుండి, ఫలానా సాధన చేయడం ద్వారా ఇక్కడకు వచ్చానని చెప్పడమంటే, సూర్యునికి వెలుగు తానను తాను పరిచయం చేసుకునే ప్రయత్నం వంటిది. సరిగ్గా, ఈ సత్యాన్ని నిష్కర్షగా - కొన్నిసార్లు తాము కనికరించే రీతిలో - "మక్కా, మదీనా యాత్రలు చేసానని మిడిసిపడుతున్నావా" అని కోపంగా అరచి తనను ఆ భావనల నుండి విముక్తుడను గావించారు.

ఒకసారి కాకాసాహెబ్ దీక్షిత్ బాబా వద్దకు వచ్చి తాను ముంబాయికి బయలుదేరే విషయానికి సంబంధించి, "బాబా ఈరోజు బయలు దేరాలా?" అని అడిగితే, బాబా "అవును" అని సమాధానం ఇచ్చారు. "బాబా, ఎక్కడకు వెళ్ళాలి?" అని ఒక భక్తుడు నర్మగర్భంగా అడిగితే, బాబా కూడా అంతే నర్మగర్భంగా ఆకాశం వైపు చూపుతూ **"అలా పైపైకి"** అని సమాధానం ఇచ్చారు. "అలా పైపైకి" అనడం ద్వారా పారమార్థికంగా ఉన్నత స్థితులకు ఎదగాలనే సంకేతం ఇచ్చారు. కానీ, అలా పారమార్థికంగా ఉన్నత స్థితులకు